ఓటరు జాబితా పెండింగ్ క్లైయిమ్‌లను పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించి పెండింగ్ క్లైయిమ్స్‌లను మే 24వ తేదీ నాటికి సక్రమంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఈఆర్వోలు, ఏఈఆర్వోలను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఓటర్ క్లైయిమ్స్ పరిష్కారం తదితర ఎన్నికల అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, సూచనలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు క్లైయిమ్స్‌కు సంబంధించి నూతన ఓటరు దరఖాస్తులు, మార్పులు, చేర్పులు, తొలగింపు దరఖాస్తులు బీఎల్వోలు విత్ ఇన్ ఎస్ఎల్ఏలో సక్రమంగా పరిష్కరించేలా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మే 31వ తేదీ నాటికి క్వాలిఫయింగ్ 2 లిస్ట్ ప్రచురణకు అనుగుణంగా పెండింగ్ క్లైయిమ్స్ వెంటనే పరిష్కరించాలన్నారు. ఎన్నికల కమిషన్ నూతన రివైజ్డ్ వర్షన్ ఈఆర్వో.నెట్2.ఓ యాప్ ను ఈఆర్వోలు, ఏఈఆర్వోలందరూ ఖచ్చితంగా స్వయంగా వినియోగించాలన్నారు. ఈఆర్వో.నెట్2.ఓ యాప్ పై ఏఈఆర్వోలు వారి పరిధిలోని బీఎల్వోలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలిత, వెంకట శివరామిరెడ్డి, అదనపు కమిషనర్ పెద్ది రోజా, ఏఈఆర్వోలు తెనాలి తహశీల్దారు రవిబాబు, తుళ్ళూరు తహశీల్దారు ఫణీంద్రబాబు, పొన్నూరు తహశీల్దారు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విజ్ఞానానికి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా 27 మంది విద్యార్థులు గురువారం హాజరయ్యారు. పిల్లలు కథలు చదవడం చెప్పటం నిర్వహించారు. గ్రంథాలయ నిర్వహకురాలు బి.అరుణ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి పట్టుకొమ్మలని, పుస్తకాలు ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. గేమ్స్ కూడా నిర్వహించారు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి కరెంట్ కోతలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : నియోజకవర్గ పరిధిలోని పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు మండలాల్లో అప్రకటిత కోతలు మొదలయ్యాయి. అర్ధరాత్రి ఒంటిగంట వరకు కరెంటు తీస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. నియోజకవర్గంలో మూడు పెద్ద సబ్ స్టేషన్లు ఉన్నా కూడా కరెంటు కోత తప్పడం లేదు. ఇటీవల పెదనందిపాడులో కూడా 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం కూడా ప్రారంభించారు. అధికారులను వివరణ అడిగితే సాంకేతిక సమస్యలని తప్పించుకుంటున్నారు. హాస్పిటల్స్ చిన్నారులు ఎండ వేడిమి తట్టుకోలేక ఆరు బయటకు వస్తున్నారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యానికి పలు ఫ్యాక్టరీలు కూడా మూతపడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోత వివరాలు తెలియజేయాలని కోరుతున్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పొన్నూరు : జడవల్లి గ్రామంలో గతవారం గూడూరి సురేష్ బాబు పూరిల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతైంది. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ బాబు ఇంటిని దర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం రూ.15 వేలు అందించారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాల సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండమూడి సర్పంచ్ భవనం వంశీ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, రాష్ట్ర మైనారిటీ కమీషన్ సభ్యులు షేక్ సైఫుల్లా, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, పొన్నూరు పట్టణ అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మాము, జడవల్లి గ్రామ నాయకులు పిల్లి మాణిక్యరావు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ప్రాధాన్యత మరువరాదు

విశాలాంధ్ర-తెనాలి : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినా గ్రంథాలయాల ప్రాధాన్యత మరువకూడదని తెనాలి శాఖా గ్రంథాలయ అధికారిణీ కాపూరి రమాదేవి హితవు పలికారు. గురువారం శిక్షణా తరగతుల సందర్భంగా బాలలకు నీతి కథలు చెబుతూ ప్రాధాన్యతను వివరించారు. శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పద్యపఠనం, పాటల శిక్షణ, నీతి పద్యాలు వల్లించుటపై ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయులు, సాహితీ నిర్వాహకులు గ్రంథాలయ శాఖ ఉద్యోగులు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

విశాలాంధ్ర-తెనాలి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందిస్తారని ప్రజలకు ప్రభుత్వం ద్వారా మేలు జరుగుతుందని తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వ ప్రచారంలో భాగంగా పెదరావూరు, తెనాలిలో పలు వార్డులలో కార్యక్రమం నిర్వహించారు. అతి స్వల్పకాలంలో ప్రభుత్వం నుండి విడుదల కానున్న రూ.40 లక్షలతో పెదరావూరులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. తెనాలి మునిసిపాలిటిగావున్న తెనాలిని కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-చేబ్రోలు: విద్యుత్ సరఫరా సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించారు. మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామంలో బుధవారం కురిసిన అకాల వర్షంతో చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో బుధవారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న చేబ్రోలు విద్యుత్‌శాఖ అధికారి గురువారం ఉదయం నుంచి పనులు వేగవంతంగా చేయించి విద్యుత్ సరఫరాను అందించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గం 2వ డివిజన్‌లోని బీఐటీ కంపెనీ వద్ద ఆ డివిజన్ కార్పొరేటర్ మర్రి అంజలి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గ వైసీపీ మహిళా నాయకులు నూరి ఫాతిమాతో కలిసి ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా గురువారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వాహనదారులకు, పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ ప్రస్తుత ఎండలు దృష్ట్యా వివిధ అవసరాలు నిమిత్తం బయటికి వచ్చిన పాదాచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వేముల శ్రీను, పూనూరి నాగేశ్వరరావు, శివనారాయణ, భాస్కర్, పేరం మల్లి, సంతోష్, శంకర్‌రెడ్డి, నరేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కుటుంబాల్లో చీకటి నింపడం సరికాదు

విశాలాంధ్ర-గుంటూరు : నవరత్న పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. ఉద్యోగుల కుటుంబాల్లో మాత్రం చీకటి నింపు తుందని ఏపీజేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీజేఏసీ అమరావతి మూడో విడత నిరసల్లో భాగంగా ఉద్యో గుల ఆవేదన చెప్పుకుందాం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గుంటూరు ఎమ్మెల్యే ముస్తఫాను కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందించారు. అనంతరం ఏపీజేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట ఇస్తే చేసి తీరుతారని, ప్రభుత్వ ఉద్యోగుల విషయంలోనే వెనకడుగు వేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో ఎంతో నిబద్ధత కనబరుస్తున్నారని, అందుకే ప్రజలకు ప్రభుత్వం దగ్గర కాగలుగుతుందన్నారు. అలాంటిది ప్రభుత్వంలో భాగస్వామ్యులమైన ఉద్యోగులపై ఎందుకంత వివక్ష చూపుతున్నారో చెప్పాలని కోరారు. ప్రతి ఉద్యోగీ ఏదొక రకంగా ప్రభుత్వ తీరు కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇలా అన్ని విభాగాలలో అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ఉద్యోగుల మోములో చిరునవ్వులే ప్రభుత్వానికి దీవెనలని, ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి జిల్లా సెక్రటరీ కిరణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కరిముల్లా, వీఆర్వో జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడును విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈనెల 27,28 తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రిలో జరుగు మహానాడును విజయవంతం చేయాలని జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై, ఆయన అద్దెకుంటున్న ఇంటిపై... అలాగే అసలు వేయని రింగురోడ్డుతో అవక తవకలు జరిగాయని వైసిపి ప్రభుత్వం ఆరోపించడం దుర్మార్గమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నివాసముంటున్న తాడేపల్లి ప్యాలెస్, హైదరాబాదు లోటస్ పాండ్ ప్యాలెస్, బెంగు ళూరులో ఉన్న 70 గదుల ప్యాలెస్ ఎవరిపేరుతో ఉన్నవో వెల్లడించాలని డిమాండ్ చేసారు. అమరావతి రాజధాని భూముల విషయం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంటే, సెంటు భూమి పేదలకు పంపిణి చేస్తామని ముఖ్యమంత్రి జగన్ పేదలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, ఆకుల సాంబశివరావు, అడకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాడేపల్లి : నంద్యాలలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం 103వ రోజు పాద యాత్రకు సంఘీభావం తెలిపేం దుకు ఎంటీఎంసీ పరిధిలోని గుండిమెడలో తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం పెద్దఎత్తున బయలుదేరి వెళ్ళారు. పాదయాత్రకు బయలుదేరిన వారిలో తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, గుంటూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పటాన్ కాసింఖాన్, తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండిమేడ రమేష్ బాబు, గుండిమెడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, చిర్రావూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, కొలనుకొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచర్ల రంగారావు, కొల్లి సురేష్, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం సందర్శన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కమిటీ మెంబర్ జె.మహేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి పాఠకులతో, కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్న వారితో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా విద్యకు మొదటి స్థానంగా రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు, పాఠకులకు కావాల్సిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామన్నారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసివి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎఫ్ఏసీ కె.ఝాన్సీలక్ష్మి, కేంద్ర గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీలో ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : గుండిమెడ ఇసుక రీచ్ కాలపరిమితి ముగిసి నెల రోజులు గడుస్తున్నా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, గౌరవ న్యాయ స్థానం తీర్పు ఉన్నప్పటికీ పట్టించు కోకుండా కృష్ణానదిలో ఇసుక తవ్వడం అక్రమమని, దీన్ని వెంటనే నిలిపివేయాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం గుండిమెడ ఇసుక క్వారీని జనసేన పార్టీ నాయకులు సందర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నివాసానికి కూత వేటు దూరంలో అక్రమ మైనింగ్ జరుగుతుంటే పోలీసులు, రెవిన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్‌ని ప్యాకేజీ స్టార్ట్ అనే సీఎం జగన్ జేపీ వెంచర్ దగ్గర ఎంత ప్యాకేజీ తీసుకున్నారో చెప్పాలని, లేదా జేపీ వెంచర్ మీ దత్త కంపెనీ నా అని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ గురించి కలెక్టర్, ఎస్పీలకు గత నెల స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ అధికారులు వెంటనే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు, బేతపూడి విజయ్ శేఖర్, బిట్ర గుంట మల్లిక, రావి రమా, బడే కోమలి, మునగపాటి మారుతీరావు, సామల నాగే శ్వరరావు, వాసా శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, తంబి, లాల్చంద్, గంజి రమేష్, అమ్మిశెట్టి సురేష్, శెట్టి రామకృష్ణ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

భూముల హక్కులు కల్పిస్తాం

విశాలాంధ్ర, తెనాలి : ఏళ్ళ తరబడి ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న వారికి కన్వేయన్స్ డీడీ ద్వారా భూముల హక్కులు కల్పిస్తామని తెనాలి తహశీల్దార్ రవిబాబు తెలిపారు. 100 గజాల వరకు అన్ని అర్హతలు గల దారిద్ర్యరేఖకు దిగువనున్న అందరికీ ఉచితంగా డి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. పది సంవత్సరాలలోపు భూ బదలాయింపు సంక్రమించే విధంగా 101 నుంచి 200 చదరపు గజముల వరకు బేసిక్ విలువలో 50 శాతం, 201 నుంచి 300 చదరపు గజముల వరకు 150 శాతం సంబంధిత నివాసితులు ప్రభుత్వానికి చెల్లించాల్సివుంటుందన్నారు. 500 చదరపు గజముల పైన వుంటే ఆక్రమణలు తొలగిస్తామన్నారు. 15-10-2019 అంతకు ముందు అభ్యంతరం లేని అధికారికంగా ఆక్రమించుకుని వున్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించు కొనదలచిన వారు డిసెంబరు 31 లోపు సదరు గృహానికి సంబంధించిన విద్యుత్ బిల్లు వంటి పన్ను ఇతర ఆధారాలతో గ్రామ వార్డు సచివాలయల్లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తహశీల్దార్ సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక కొరిటెపాడు గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సుఖీభవ న్యూట్రిషన్ సెంటర్ వెల్‌నెస్ కోచ్ ఎం.సుధీర్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ జొన్నగడ్డ రాజమోహన్ రావు, జొన్నలగడ్డ సుజాత, పి.సుప్రియ, పి.రాము, కామేశ్వరి, శ్రీనివాస్, యశ్వంత్, లక్ష్మి, బ్లసన్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మల్లెబోయిన రమణమ్మకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : భారత కమ్యూనిస్టు పార్టీ గుంటూరు నగర మాజీ కమిటీ సభ్యులు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మల్లెబో యిన పిచ్చయ్య సతీమణి మల్లెబోయిన రమణమ్మ గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆమె భౌతికకాయంపై సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర పార్టీ కార్యదర్శి కోట మాల్యాద్రి పార్టీ జెండాను, పూలమాలను వేసి నివాళులర్పించారు. రమణమ్మ బ్రాడీపేట శాఖ సమితి సభ్యురాలిగా, అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ స్థానిక సమస్యలపై, పార్టీ పిలుపులలో క్రియాశీలంగా పనిచేసేవారని, పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారు లేని లోటు తీర్చలేనిదని వారన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ గుంటూరు నగర కమిటీ సభ్యులు చల్లా మరియదాసు, సురేష్ బాబు, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, సమితి సభ్యులు ఆకిటి రామచంద్రుడు, షేక్ వలి, బందెల నాసర్ జీ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణలో సహకారం

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాలో వృద్ధులు, అనాధ బాలలు ఎదుర్కొంటున్న సామాజిక, న్యాయ సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి చంద్రమౌళీశ్వరి అన్నారు. స్థానిక శ్రీనగర్‌లోని మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమం, రవీంద్ర నగర్ మాతృశ్రీ చైల్డ్ కేర్ హోమ్ నిర్వాహకురాలు నడింపల్లి జానకి శైలజ 67వ జన్మదినం సందర్భంగా చంద్రమౌళీశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీనగర్ ఆశ్రమంలో కేక్ కత్తిరించి వృద్ధులకు, బాలలకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వృద్ధులకు అందవలసిన వృద్ధాప్య పింఛన్లు, ఆధార్ కార్డులు, వైద్య పరమైన సేవలు సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తానని తెలియజేశారు. వృద్ధుల ఆస్తులను అక్రమంగా కాజేసి మానసికంగా వేధించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, రాష్ట్ర ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఉయ్యాల టైగర్ ప్రసాద్, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేదూరి రాజేంద్రప్రసాద్, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఈవినింగ్ క్లినిక్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈవినింగ్ క్లినిక్‌ను గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి ప్రారంబించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ)ఆదేశాల మేరకు ఆసుపత్రిలో ఓపీ సేవలు ప్రారంభించామన్నారు. అంతకు ముందు ఓపీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండేదన్నారు. ఇక నుంచి సాయంత్రం 3 గంటలు నుంచి 4 గంటల వరకు ఈవినింగ్ క్లినిక్ పేరుతో ఓపీ సేవలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఓపీలో వైద్యులు రాసి ఇచ్చిన వ్యాధి నిర్ధారణ పరీక్ష ఫలితాలను అదే ఓపీలో వైద్యులకు చూపించాలన్నారు. దానికి వల్ల రోగులకు అత్యవసర సేవలు పొందదానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ ఓపీని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బి. సతీష్ కుమార్, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ ఝాన్సీ పాల్గొన్నారు.

వేమారెడ్డికి ఘన సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి బ్రహ్మానందపురం పాస్టర్స్ గురు వారం మంగళగిరి తాడేపల్లి నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేసి ఆశీర్వాదాలు అందించారు. బొకే అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎండీ గోరె బాబు, దర్శి విజయశ్రీ, దర్శి రమేష్, పాస్టర్స్ మాణిక్యాలరావు, అబ్రహం, సుమన్, సురేష్, ఎలీషా దేవారాజ్, యేసుదాసు, ప్రసాద్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బొగ్గిళ్ళ నుంచి వచ్చిన వైసీపీ నాయకులు మనోహర్, నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కరెంట్ కోతలు ఆపకుంటే విద్యుత్ భవనాలు ముట్టడిస్తాం

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాలో అనధికారికంగా విధిస్తున్న కరెంట్ కోతలను యుద్ధప్రాతిపదికన అరికట్టకపోతే విద్యుత్ భవనాలతో పాటూ ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడిస్తామని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కొన్ని రోజులుగా వేళాపాళా లేకుండా అనధికారికంగా కరెంట్ కోతలను విధించటంపై ఆయన గురువారం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, దీంతో ఇంట్లో ఉంటే ఉక్కపోతతో, బయటికి వెళ్తే వడగాల్పులతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇళ్లల్లో కరెంట్ లేకపోతే ప్రజలు ఎలా ఉండాలని ప్రశ్నించారు. పిల్లలు, వృద్ధుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
వేసవికాలంలో విద్యుత్ వాడకం ఎక్కువ ఉంటుందన్న విషయం ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా అని నిలదీశారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని జాతీయ విపత్తు సంస్థలు మొత్తుకుంటున్నా పాలకులు, అధికారులు మొద్దు నిద్రపోతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అప్రకటిత విద్యుత్ అంతరాయాలను నిలువరించాలని అన్నారు.

అడల్ట్ ఇమ్యునైజేషన్ అత్యంత కీలకం

విశాలాంధ్ర-గుంటూరు : వ్యాక్సిన్ ద్వారా నివారించతగిన వ్యాధుల నుంచి కాపాడటంలో అడల్ట్ ఇమ్యునైజేషన్ అత్యంత కీలకమని డెర్మటాలజిస్ట్ డాక్టర్ కేపి సీతారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం అంటే 'వృద్ధాప్యంలో శ్రేయస్సును అందించే కార్యాచరణ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, నిర్వహించడం' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించిందని, ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థనే తమ 'డికేడ్ ఆఫ్ హెల్తీ ఏజింగ్-బేస్లైన్ రిపోర్ట్ 2022' నివేదికలో హెల్తీ ఏజింగ్ కోసం అతి ముఖ్యమైన వ్యూహాలలో అడల్ట్ ఇమ్యునైజేషన్ ఒకటిగా గుర్తించిందన్నారు. వయసు మీద పడితే రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుందని, వయసు మీద పడిన వ్యక్తులు అతి తీవ్రమైన అంటువ్యాధులు అయిన ఇన్ఫ్లూయెంజా, న్యుమేనియా, షింగెల్స్ వంటి వాటి బారిన పడటంతో పాటుగా ఇతర సమస్యలనూ ఎదుర్కొవలసి రావొచ్చన్నారు. 50 సంవత్సరాలు దాటిన పెద్దలు షింగెల్స్, న్యుమోనియా, ఇన్ఫ్లూయెంజా లాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యాక్సిన్లను తీసుకోవాల్సిందిగా సూచించారు.

ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ 'బంగారు రుణాల మేళా'

గుంటూరు: ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ అనేది భారత దేశంలో ఒక పెద్ద నాన్ బ్యాంకింగ్ ఫినాన్స్ సంస్థ మరియు దానికి 2,600 బంగారం రుణాల బ్రాంచీలు ఉన్నాయి. ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ అనేది ఒక ముఖ్యమైన కేంపెయిన్ , బంగారు రుణాల మేలా, అది మే 15, 2023 నుంచి జూన్ 30, 2023 మధ్య జరుగుతుంది . అదృష్టం ఉన్న వినియోగదారులు కార్, ఎలెక్ట్రిక్ స్కూటర్ , 32 ఇంచీల ఎల్ ఈ డి టి వి లు , ఫ్రిడ్జ్ , స్మార్ట్ఫోన్లు మరియు ఇంకెన్నో పెద్ద బాహుమతులని జూన్ 30 లోపు పొందగలరు. "బంగారం రుణ మేలా ' గురించి మాట్లాడుతూ సౌరభ్ కుమార్ , ఐ ఐ ఎఫ్ ఎల్ లో బంగారు రుణాల అధికారి " వినియోగదారుల నమ్మకం అనేది ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ కి భారత దేశంలో అందరికీ ఆమోదించే బంగారు రుణాల బ్రాండ్ అని లాంచ్ అవుతున్నప్పుడు అన్నారు. ఐ ఐ ఎఫ్ ఎల్ బంగారు రుణ మేలా అనేది అందరికీ ఆఫర్స్ ని అందించే ఒక పెద్ద కార్యక్రమం. మేము మా బంగారు రుణాలు తీసుకున్న వినియోగదారులకి మా శాఖలకి వెళ్ళి మా ఆఫర్స్ ని బాగా ఉపయోగించమని సూచిస్తున్నాము." ఆకర్షణీయమైన బాహుమతులతో పాటు ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ నెలకి ఆకర్షణీయమైన వడ్డీ రేట్లని త్వరగా అమలు చేసే విధంగా ఒక నిబద్ధత తో అత్యధిక లోన్ విలువని మరియు సరళమైన డిజిటల్ చెల్లింపు ఎంపికలని బంగారం లోన్ ని అందిస్తుంది.
బంగారు రుణ మేలా లో పాల్గొనడానికి వినియోగదారులు ఏదైనా ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ శాఖ ని సందర్శించవచ్చు లేదా సంస్థ యొక్క వెబ్సైట్ లో ఆన్లైన్ లో యప్లై చేసుకోవచ్చు. అర్హత మరియు కాంటెస్ట్ యొక్క షరతులు మరియు నిబంధనలను వెబ్సైట్ లో చూడవచ్చు.
ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ అనేది ఇండియా లో వేగవంతంగా పెరిగే ఒక అతి పెద్ద రిటైల్ వ్యాపారాన్ని కేంద్రీకృతం చేసే ఒక ఫినాన్స్ సంస్థ మరియు ఇది సుమారు 64,638 కోట్ల రూపాయల రుణ ఆస్తులని నిర్వహించడానికి చ%ూవవంష్ట్రణదీఘ్% అనే పేరుపొందిన సంస్థ మరియు ఇది వినియోగదారులకి ఋణాలని ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా తక్కువ వడ్డీ రేట్లకి అందిస్తుంది.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామ కాపురస్తుడు **మోదుగుల వెంకటప్పా రెడ్డి గారి దత్త కుమారుడు వెంకట రామిరెడ్డి గారి** ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియ జేయునదేమనగా, నా క్లయింట్ దత్త తండ్రి అయిన నూతక్కి గ్రామ కాపురస్తుడు **మోదుగుల రామచంద్రా రెడ్డి గారి కుమారుడు మోదుగుల వెంకటప్పా రెడ్డి గారు ది:02-05-1963న** వ్రాసిన రిజిస్టర్ దత్త పత్రం ద్వారా సదరు **వెంకటప్ప రెడ్డిగారికి** చెందిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటుకు సంక్రమించి, సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తముల లోనే ఉన్న షెడ్యూలు దాఖల భూమికి సంబంధించి నా క్లయింట్ తన పేరిట పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ పుస్తకం కొరకు, ఆన్‌లైన్‌లో అడంగల్, 1బి మరియు ఇతర రెవెన్యూ రికార్డుల్లో తన పేరు నమోదు చేయించు కోనుటకు గాను మంగళగిరి తహశీల్దారు గారికి అర్జీ దాఖలు చేసుకొనియున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఎవరికైన ఏ విధమైన క్లయిములు గాని, అభ్యంతరములు గాని వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా నన్ను గాని, నా క్లయింటును గాని వ్రాత పూర్వకంగా సంప్ర దించగలరు. గడువు తీరిన పిదప వచ్చిన అభ్యంతరాలు స్వీకరించబడవు.
షెడ్యూలు: గుంటూరు జిల్లా, పెదపాలెం సబ్ రిజిస్ట్రారు (ప్రస్తుతం మంగళగిరి సబ్.డి వారి యిలాకాలో చేరిన) చేరిన, నూతక్కి గ్రామ పంచాయతీలో చేరిన నూతక్కి గ్రామ **డి.నెం: 289లో య.0-38 సెంట్లు** శేరి మెరక భూమికి **హద్దులు, తూర్పు:** మోటకాలువ **దక్షిణం:** మెదుగుల కోటి రెడ్డి గారి మనుమడు శివా రెడ్డి గారి భూమి హద్దు., **పడమర:** మెదుగుల సుబ్బా రెడ్డి గారి భూమి హద్దు., **ఉత్తరం:** జొన్నల సుబ్బా రెడ్డి గారి భూమి హద్దు.
ఈమని అశోక్ రెడ్డి, అడ్వకేట్, మంగళగిరి, గుంటూరు జిల్లా. సెల్: 9247768630

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన గుంటూరుజిల్లా & గుంటూరు సిటీ, బ్రాడీపేట 4/12వ లైను, గోపాలకృష్ణ అపార్ట్‌మెంట్స్ వాస్తవ్యులు వేదాంత్రం వెంకట పురుషోత్తం ప్రసాద్ వలన సంజాయిషీ పొంది యావన్మందికి ఇందు మూలకముగా తెలియజేయునది ఏమనగా, తేది.05-04-2023న సాయంత్రం గం॥ 5-00ల సమయంలో బ్రాడీపేట 3/1వ లైనులోగల జిరాక్స్ సెంటర్‌లో జిరాక్స్ తీయించుకొని శంకర్‌విలాస్ సెంటర్‌కు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో, గొల్లపూడి ఈశ్వర చంద్ర విద్యాసాగర్ S/o. విజయ రామయ్య గారి పేరున గుంటూరు రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం.6706/1987 ఒరిజినల్ దస్తావేజు జారిపడి పోయినది మరియు ఈ రోజువరకు దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు దొరికినవారు మాకు గానీ మా క్లయింటుకు గానీ తెచ్చి ఇచ్చిన యెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
వి.వి.యస్.ఆర్. కృష్ణా రెడ్డి, అడ్వకేట్
డోర్.నెం.26-39-88, చైతన్యనగర్, 9వ లైను, ఏ.టి. అగ్రహారం, గుంటూరుసిటీ, సెల్: 7036588743

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, కొరిటెపాడు 4వ లైను, డోరు నెం.18-3-85రు కాపురస్తులు లేటు **సపులూరి అంజిరెడ్డి గారి కుమారుడు సపులూరి వెంకట రెడ్డి (సెల్ : 6305137438)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **A2179234** ఒరిజినల్‌ను **ది.15-05-2023న** అరండల్ పేటలో జిరాక్సు తీయించుకునేందుకు వస్తుండగా పోయినది. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, శ్రీనగర్ 7/6వ లైను, డోరు నెం.32-12-1008రు కాపురస్తులు (లేటు) పసుపులేటి రామదాసు గారి కుమారుడు పసుపులేటి రామారావు (సెల్: 8939143749) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియుజేయునది.
నా క్లయింటు కుంపటి రాధికారాణి, భర్త: కుంపటి రామ్‌కుమార్ (యుఎస్ఏ) గారికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజంటు అయివున్నారు. సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద.నెం.227/బుక్4/2022 రుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు అయినది. కుంపటి రాధికారాణి గారి పేరిటకు గుంటూరు సిటి, అరండల్‌పేట 5/4వ లైను టియస్ నెం.470లో చ.గ.134ల స్థలము, డోరునెం.6-23-5/1 రుగా గల దాబా యిల్లు ది.06-06-2009వ దుక్కిపాటి బాబురావు గారి నుండి విక్రయ దస్తావేజు నెం.3391/2009 రుగా రిజిష్టరు అయినది.
సదరు దస్తావేజునకు లింకు దస్తావేజులు అయిన దఖలు దస్తావేజు నెం.168/2006, విక్రయ దస్తావేజు నెం.1320/1973 మరియు ఇంటి ప్లాను నెం.260/1969, తేది:18-09-1969, నెం.67/1975, తేది: 07-03-1975 (గుంటూరు నగరపాలక సంస్థచే జారీ చేయబడినవి) ఒరిజినల్స్‌లను ఒక కవరులో పెట్టుకుని నా క్లయింటు తన బంధువు అయిన రెడ్డం గిరిధర్‌తో కలిసి ది.15-03-2023న పొలం కొనుగోలు చేసేందుకు కాకుమాను గ్రామానికి వెళ్లారు. అక్కడ సదరు దస్తావేజులు జిరాక్సు తీయించుకునేందుకు బైకుపై కాకుమానులోని పొలము వద్ద నుండి కాకుమాను సెంటర్ వెళ్ళు చుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నారు.
కావున సదరు లింకు దస్తావేజులు, ప్లాన్లు ఎవరికైనా దొరికినా, సదరు ఆస్తిపై విషయమై గానీ మరియు దస్తావేజులు, ప్లాన్ల విషయమై గానీ ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 10 రోజులలోగా తెలియజేయగలరు.
ఇట్లు : సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొబాల్డ్‌పేట, గుంటూరు. సెల్ : 93941 55522

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ అయిన గుంటూరు సిటీ, పట్టాభిపురం నివాసి అవుతు శ్రీధర్ రెడ్డి గారి కుమార్తెలు అయిన అవుతు రీనాశ్రీ మరియు అవుతు హసీలా రెడ్డి ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా. నా క్లయింట్స్ అయిన అవుతు రీనాశ్రీ మరియు అవుతు హసీలా రెడ్డి గార్లకు ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలాస్తులని ది.20 ఆగస్టు నెల 2003 వ సంవత్సరము లో 99 దస్తావేజు నెం మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన వీలునామా ద్వారా నా క్లయింట్లకు ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తి సంక్రమించియున్నది దరిమిలా నా క్లయింట్లు సదరు షెడ్యూలు దాఖల ఆస్తి పట్టాదారు పాసు పుస్తకాలు మరియు యాజమాన్యపు పాసుపుస్తకాల కొరకు తాడేపల్లి మండల రెవెన్యూ ఆఫీసులో దాఖలు చేసి యున్నారు. ఈ షెడ్యూలు దాఖలు ఆస్తి పై పాసుపుస్తకాలు జారీ చేయు నిమిత్తం ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో, నేటి నుండి 7 (ఏడు) రోజులలోపు తెలియపర్చగలరు. లేని యెడల సదరు ఆస్తి కి ఎటువంటి అభ్యంతరములు ఎవ్వరికీ లేవని తీర్మానించబడును.
ఒకటవ అయిటమ్ :- రీనాశ్రీ కి చెందుతాయి అనే ఆస్తుల హద్దులు
షెడ్యూలు :- తాడేపల్లి మండలం, ఉండవల్లి పంచాయితీ గ్రామం బాపతు డి . నే 164/1 b
సెంట్లు :- 10.5
తూర్పు : షెడ్యూలు b 1 భూమి
పడమర :- బుర్రముక్కు వీరా రెడ్డి మరియు ఇతరులకు అమ్మిన భూమి
ఉత్తరం :- గరుగు బాపయమ్మ గారి భూమి
దక్షిణం :- దొంతిరెడ్డి నాగిరెడ్డి గారి భూమి
షెడ్యూలు :- గుంటూరు జిల్లా దుగ్గిరాల సబ్ డివిజన్, చినపాలెం పంచాయితీ 276/3
సెంట్లు :- 25
తూర్పు : - ఆరుమళ్ళ వెంకటేశ్వర రెడ్డి గారి భూమి
పడమర :- దొంతిరెడ్డి నాగి రెడ్డి గారి భూమి
ఉత్తరం :- అయిటమ్ 2 లో రాసిన భూమి
దక్షిణం :- జంగా సాయి శివా రెడ్డి గారి భూమి
2 వ అయిటమ్ :- అవుతు హసీలా రెడ్డి కి చెందుతాయి అనే ఆస్తుల హద్దులు
షెడ్యూలు :- తాడేపల్లి మండలం , ఉండవల్లి పంచాయితీ గ్రామం బాపతు డి . నే 164/1 b
సెంట్లు :- 10.5
తూర్పు : మాదవయ్య గారి తాలూకా అమ్మిన భూమి
పడమర :- అయిటమ్ 1 లో రాసిన భూమి
ఉత్తరం :- గరుగు బాపయమ్మ గారి భూమి
దక్షిణం :- దొంతిరెడ్డి నాగిరెడ్డి గారి భూమి
షెడ్యూలు :- గుంటూరు జిల్లా దుగ్గిరాల సబ్ డివిజన్ , చినపాలెం పంచాయితీ 276/3
సెంట్లు :- 25
తూర్పు : - ఆరుమళ్ళ వెంకటేశ్వర రెడ్డి గారి భూమి
పడమర :- దొంతిరెడ్డి నాగి రెడ్డి గారి భూమి
ఉత్తరం :- అవుతు తాతిరెడ్డి గారి భూమి
దక్షిణం :- అయిటమ్ 1 లో రాసిన భూమి
గుంటూరు,
తేది:19-05-2023.
పొనకా రాహుల్ రెడ్డి, అడ్వకేట్,
16-35 సీతానగరం, తాడేపల్లి,
గుంటూరు జిల్లా-522501
సెల్:83282 92320

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మజ్జిగ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-రెంటచింతల : ఎండ తాపాన్ని తట్టుకునేందుకు వీలుగా ప్రతి గ్రామంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక ఎస్సై సమీర్ భాషా అన్నారు. గురువారం రెంటచింతల బస్టాండు కూడలిలో పుచ్చల సుందరయ్య మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ప్రజలు అత్యవసరమైతేనే బయటకి రావాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగేశ్వరరావు, పూర్ణయ్య, నగేష్, రావు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంకరాజుకు నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని ధరణికోట గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైకం అంకరాజు ప్రమాదవశాత్తు మృతిచెందటంతో గురువారం వారి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకరాజు మృతి పార్టీకి తీరనిలోటన్నారు. నివాళులర్పించిన వారిలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేం

విశాలాంధ్ర-అమరావతి : అమరావతి శాఖ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిరాన్ని విజయవంతం చేయటంలో ఆయా పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అమరావతి శాఖ గ్రంథాలయ ఇన్‌చార్జ్ ఎం.వెంకాయమ్మ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన వేసవి శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులుగా పాల్గొన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల మేధస్సు పెంపొందించుకునే దానికోసం ఎంతగానో దోహదపడతాయని, వాటిని సద్వినియోగపరుచుకోవడంలో ప్రధాన భూమిక నిర్వహించిన విద్యార్థులందరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి వెంకాయమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

లైసెన్స్‌డ్ డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని ముస్సాపురం రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ సాగుకు సమాయత్తంపై కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి మాట్లాడుతూ రైతులందరు లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు, విత్తన ప్యాకెట్లను పంట కాలం అయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే వేసవిలో భూసార పరీక్షలు, పచ్చిరొట్ట విత్తనాలు ప్రాముఖ్యత, కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు తీసుకోవడం వల్ల ఉపయోగాలు గురించి తెలియజేసారు. గ్రామ వ్యవసాయ సహాయకులు టి.మహేష్, సాదిక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాలల నాట్యోత్సవం కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక వైసీపీ కార్యాలయంలో కళాసాగరి ట్రస్ట్ వారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ బాలల నాట్యోత్సవం (డ్యాన్స్ పోటీలు), పాటల పోటీల కరపత్రాలను వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆవిష్కరించారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు ఆహ్లాదకరమైన కార్యక్రమాలు చేయటం సంతోషకరమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని ఆత్మకూరు శ్రీశ్రీ కాశీనాయన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు గురువారం మదర్ థెరీస్సా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా సమితి సభ్యురాలు బొబ్బా అంతోనమ్మ భర్త బొబ్బా సుందర కోటిరెడ్డి వర్థంతిని పురస్కరించుకుని ఈకార్యక్రమం తలపెట్టారు. సేవా సమితి అధ్యక్షుడు కసిరెడ్డి శాంతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.జె.ఫ్రాంక్లిన్, గాదె కిరీటి రెడ్డి, లాయర్ సిహెచ్ నాగిరెడ్డి, జక్కిరెడ్డి చిన్నపరెడ్డి, శౌరెడ్డి, ఆంథోనమ్మ, నాగిరెడ్డి, ఈశ్వరరెడ్డి, బృంగా లింగయ్య, చిన్నప్పరెడ్డి, కుపల్లా కోటిరెడ్డి పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు సన్మానం

విశాలాంధ్ర - నకరికల్లు : పట్టణంలోని శరభయ్య హై స్కూల్ మైదానంలో శుక్రవారం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నిర్వహించే వాలంటీర్ల వందన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఉన్న వాలంటీర్లకు సేవా వజ్రా, సేవా రత్నా, సేవా మిత్ర అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు పాల్గొని అవార్డులను ప్రధానం చేస్తారని ఎంపిడిఓ తెలియజేశారు.

తాగునీటి పంపులను బాగు చేయరూ...

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని కారుమంచి గ్రామలో త్రాగునీటి పంపులు కొన్ని నెలలుగా మరమ్మత్తులకు గురైనా పట్టించుకున్న నాథుడే లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయం, ఏంపిడిఓ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేదని, అలాగే సంబంధిత ఆపరేటర్‌కి ఫోన్లు చేసినా ఫలితం లేదన్నారు. కొన్ని చేతిపంపులు ఊడదీసి నెలలు గడుస్తున్నా తిరిగి వాటిని బిగించలేదని, అలాగే మాదిగల శ్మశానం వద్ద చేతిపంపు చెడిపోయి సంవత్సరం గడిచినా పట్టించుకోవడం లేదని ఎస్సీ కాలనీ పెద్దలు విచారం వ్యక్తంచేశారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చేతి పంపులు మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-మాచర్ల : అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 30 వార్డులో నూతనంగా ఏర్పాటు చేయనున్న బోరుకు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలు పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం మంజూరు చేయని విధంగా ప్రతి పేదవానికి సొంత ఇంటి కలను నెరవేర్చేలా లక్షలాదిమంది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి, పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజధాని ప్రాంతంలో ఒకేసారి 50వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల మంజూరుకై సుప్రీంకోర్టు తీర్పుపై ఆయన హర్షంవ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ రమణబాబు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, మేకపోతు రామాంజిరెడ్డి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పఠాన్ లాల్ ఖాన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: సీనియర్ సీపీఐ నాయకులు కామ్రేడ్ పఠాన్ లాల్ ఖాన్‌ను పూలదండ శాలువాతో రామకృష్ణ, ముప్పాళ్ళ నాగేశ్వరరావు సీపీఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సత్కరించారు. గత 50 సంవత్సరాలుగా వినుకొండ నియోజకవర్గ కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా నాయకుడిగా పనిచేశారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనేక ప్రజా ఉద్యమాలలో ప్రజల సమస్యలపై విద్యార్థి దశ నుండి పనిచేసి పోరాటాలలో అగ్ర భాగాన నిలబడ్డారు. ఆనాడు పులుపుల వెంకట శివయ్య, కామ్రేడ్ పఠాన్ ఖాసింఖాన్, దూదు నన్నే, జహురుద్దీన్ ఖాన్ లాంటి అనేకమంది నాయకు లతో కలిసి సీపీఐ సభ్యుడుగా నాయకుడిగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పటాన్ లాల్ ఖాన్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణమే సకల జనుల కళ్యాణమని మార్క్సిస్టు మహోపాధ్యాయుడు చెప్పిన ఉత్పత్తి అవుతున్న సకల సంపద విస్తృత పేద ప్రజల పరం కావడం లేదని సంపద మొత్తం కొందరి చేతిలోకి వెళ్లిపోతుందని అందువల్ల పేద ప్రజలు ఇంకా పేదరికంలోనే మగ్గిపోతున్నారని వారి అభ్యున్నతి కోసం సమసమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు మ్యానిఫెస్టో సాక్షిగా తాను కమ్యూనిస్టుగానే కొనసాగి ఆ పోరాట బాటలోనే నా కొన ఊపిరి విడుస్తానని అన్నారు. ఆయనను ఈ సందర్భంగా సీపీఐ నాయకులు పలువురు అభినందించారు.

కమ్యునిస్టులు.. రోజూ ముఖ్యమంత్రిని తిడుతున్నారు: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: బుధవారం రాత్రి సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావును మరోసారి ఏమన్నా అంటే మీ నాలుక కోస్తాం. అని అన్న దానిపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఘాటుగా విమర్శించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు నాయకులు ప్రతిరోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తీవ్ర పదజాలాలతో తిడుతున్న సంగతి ప్రజలందరూ గమనిస్తున్నారని దాన్ని బట్టి మేము ఎన్నిసార్లు మీ నాలుకలు కోయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మసీదు మాన్యం భూములు వక్ఫ్ బోర్డుకు అప్పగించాలని ఆ ప్రాంతం ఖాళీ చేయాలని కోర్టు తీర్పు ఇవ్వడం కూడా జరిగిందని ఎప్పటికైనా ఖాళీ చేయాల్సిందేనని బొల్లా అన్నారు. అక్కడ ఉన్నది పేదల కాదని డబ్బులు వెచ్చించి స్థలాలు కొన్న వారేనని ఇదంతా భూ పోరాటం పేరుతో అన్యాక్రాంతమైందని ఎమ్మెల్యే అన్నారు. ఇక పదేపదే బిజెపిని తిడుతున్న కమ్యూనిస్టులు గత నాలుగేళ్ల క్రితం బిజెపి. టిడిపి. సిపిఐ ఈ మూడు పార్టీలు కలిసి వంతులు వారిగా వినుకొండ మున్సిపాలిటీని ఎలా పాలించారని ఎమ్మెల్యే విమర్శించారు. ఇక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రసంగాలు చేస్తున్నారని, టిడిపి మీద ఆయనకు అంత ప్రేమ ఏంటని ఎమ్మెల్యే బొల్లా అన్నారు. వినుకొండలో అప్పటి కమ్యూనిస్టు యోధులు పులుపుల వెంకట శివయ్యకు. ఇప్పటి కమ్యూనిస్టులకు ఎంతో తేడా ఉందని. ప్రస్తుత కమ్యూనిస్టులు. పులుపుల శివయ్యకి చెడ్డ పేరు తెస్తున్నారని బొల్లా అన్నారు.

టీడీపీ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-వినుకొండ: గత రెండు రోజుల క్రితం నారా లోకేష్ పాదయాత్ర వందరోజుల పూర్తయిన సందర్భంగా ఇందుకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి శావల్యాపురం జాతీయ రహదారిపై మీటింగ్ పెట్టి ట్రాఫిక్ స్తంభింప చేశారని, అదే సమయంలో అటుగా వస్తున్న తాను ట్రాఫిక్ క్లియర్ చేయాలని పోలీసులను ఆదేశించగా టిడిపి కార్యకర్తలు తన వాహనాన్ని చుట్టుముట్టి దాడి చేయబోయారని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు గురువారం వినుకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ సంబంధించిన వాహనాల్లో ఉన్న ప్రజలు చిన్న పిల్లలు ఎండ వేడిమిని తట్టుకోలేక అల్లాడుతున్నారని అందువల్ల తాను కూడా ఆగ్రహిస్తూ ట్రాఫిక్ క్లియర్ చేయాలని పోలీసులను ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. తాను అలా ఆదేశించినందుకే టిడిపి నాయకులు కార్యకర్తలు తనపై దాడి చేయబోయారని ఇంత జరుగుతున్న జీవీ ఆంజనేయులు నోరు మెదపలేదని విమర్శించారు. ఈ సంఘటనపై టిడిపి నేతలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొల్లా అన్నారు.

నేడే భూ సర్వే సదస్సు

శుక్రవారం ఉదయం బొల్లా కళ్యాణ మండపంలో జరిగే చుక్కల భూములకు సంబంధించిన భూ సర్వే సదస్సుకు నియోజకవర్గం లోని రైతులంతా హాజరుకావాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోరారు గురువారం ఆయన మాట్లాడుతూ జీవో తెచ్చిన క్రమంలో చుక్కల భూములన్నింటికీ చట్టబద్ధత కలిగిస్తున్నామని, పల్నాడు జిల్లా వ్యాప్తంగా 25 వేల ఎకరాల చుక్కల భూములు ఉన్నాయని అన్నారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ హాజరవుతున్నారని, రైతులంతా హాజరై తమ భూములకు పూర్తి హక్కు కల్పించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

నాడు-నేడు పనులు వేగంగా పూర్తవ్వాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మండల పరిధిలో జరుగుతున్న నాడు -నేడు, గృహ నిర్మాణాలు తదితర శాఖల పనులు సకాలంలో వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు, ప్రజాప్రతి నిధులు సంయుక్తంగా బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జై బూన్ బి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వేసవి సెలవులు పూర్తయ్యలోగా పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లు, మంచినీరు, వంటగదులు, అదనపు గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. మండల పరిధిలో కేటాయించిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకొందుకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వేదిక కావాలని సూచించారు. పలు శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు సమ్మర్ క్యాంపు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : టీచింగ్ అట్ రైట్ లెవెల్ అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా ప్రథం ఫౌండేషన్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూపొందించిన సెలవుల్లో సరదాగా సమ్మర్ క్యాంప్ 2023 పుస్తకాలను గురువారం చిలకలూరిపేట పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు అందించారు. కృత్యాధార బోధన ద్వారా విద్యార్థులలో ఆశక్తి కల్గించవచ్చునని ఉపాధ్యాయుడు చెప్పారు. పాటల ద్వారా నేర్పిన అంశాలు బాగా గుర్తు పెట్టుకుంటారని అన్నారు. విద్యార్థులచే జట్టు కృత్యాలు నిర్వహించారు. సంభాషణ, కథలు, ధ్వనితో ఆటలు, గుణింతాలు చార్టు, మైండ్ మ్యాపింగ్, రాయడం, ఆటలు 60 నిమిషాల పాటు నిర్వహించే కార్యక్రమం నిర్వహించారు. ఫ్లాష్ కార్డ్స్ ద్వారా గుణింతాలు చార్టు ద్వారా చిత్రాల క్యాలెండర్ ద్వారా మాట్లాడించడం అవగాహనతో పదాలు వాక్యాలు పేరా రాయించడం కట్ట చిల్లర భావన మొదలైన అంశాలు గురించి వివరాలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుధ, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యడ్లపాడు : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు చెందిన ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి గురువారం ఆర్థిక సాయం అందచేశారు. వివరాలిలా ఉన్నాయి. యడ్లపాడులోని బోయకాలనీకి చెందిన కామినేని గోపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సమాచారం అందుకున్న పుల్లారావు గోపీ కుటుంబానికి రూ.20 వేలు సాయం అందచేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, నాయకులు పోపూరి రాఘవయ్య, పోపూరి ప్రసాద్, పారా హరిబాబు, పోపూరి రత్తయ్య, యరపనేని ఆంజనేయులు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన అబ్బూరు వీఆర్వో

విశాలాంధ్ర-సత్తెనపల్లి : అబ్బూరుకు చెందిన రైతు మానుకొండ నరసింహారావు మేనత్త పోలబోలు కోటమ్మ, తక్కెళ్లపాటి వెంకాయమ్మ పొలం కొని దకలు డీడ్ చేసుకున్నది. ఆ పొలాన్ని ఆన్‌లైన్ చేయటానికి వీఆర్వో వినోద్ లక్ష రూపాయలు లంచం అడిగాడు. 60 వేల రూపాయలు ఇచ్చిన, ఇంకా మిగిలిన నలభై వేల రూపాయలు ఇవ్వమని వీఆర్వో డిమాండ్ చేయగా రైతు మానుకొండ నరసింహారావు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో రైడ్ జరిగింది. ఈ రైడ్‌లో 40 వేల రూపాయలు నగదుతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వీఆర్వో వినోద్ కుమార్ గతంలో కూడా ఇతనిపై పలు ఆరోపణలు వచ్చాయి. సత్తెనపల్లి రెవిన్యూ పరిధిలో పలువురు తమ సమస్యలు పరిష్కారంలో అధికారులను ప్రసన్నం చేసుకోవడానికి నానా ఇబ్బిదిపడుతున్నాం బహిరంగంగా పేర్కొంటున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తాం...

విశాలాంధ్ర-నరసరావుపేట: పదవ తరగతి, ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థుల రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘన సత్కారం చేస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సత్కారం నిర్వహించే అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారని కలెక్టర్ అన్నారు. జిల్లా స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానంలో టాపర్లుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు వరుసగా రూ.50,000, రూ.30,000, రూ.10000 అందజేయ బడుతుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు, సన్మానం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొంటారని వీటిని అధికారులు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి విద్యా శాఖ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి మెరుగైన ఫలితాలు సాధించిన టాపర్ విద్యార్థులను వారి తల్లి తండ్రులను, పాఠశాల యాజమాన్యంను సన్మానం చేసే కార్యక్రమాలను నియోజక వర్గ స్థాయిలో ఈ నెల 25న, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని 27న, రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిని అధికారులు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి నీలావతి, జిల్లా విద్యా శాఖ అధికారి శ్యాముల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు టీడీపీ పాలన కోసం చూస్తున్నారు: జీవీ

విశాలాంధ్ర-నూజెండ్ల: రాష్ట్రంలో జరిగే అరాచకాలను భరించలేక ప్రజలు టిడిపి పాలన కోసం ఎదురుచూస్తున్నారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని ములకలూరు గ్రామంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీ ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ పరిపాలన చేతకాని వైసీపీ ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో నిత్యావసరాల సరుకులైన నూనెలు, పప్పులు ధరలను ఆకాశాన్ని అంటే విధంగా ప్రతీ మధ్యతరగతి సామాన్యులు గానీ, రోజువారీ కూలీ గానీ, నిరుపేదగానీ సరిగ్గా కొనలేకుండా తినే పరిస్థితి నేడు రాష్ట్రంలో కనిపించడం లేదన్నారు. విద్యుత్, గ్యాస్ ఛార్జీలు పెంచి పేదలపై ఆర్థిక భారం మోపారని విమర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసాల మురళీ కృష్ణ యాదవ్, డీఎల్‌డీఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అనిల్, ముంద్రు సుబ్బారావు, వంకాయలపాటి పేరయ్య, మాజీ సర్పంచ్ యరబిక్కి వెంకట్రావు, టిడిపి నాయకులు కంచర్ల కిరణ్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం: ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని పోలీస్ సిబ్బందికి ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటారని జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. మాచర్ల పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన పేరం ఆత్మాంజనేయులు కుటుంబానికి జిల్లాలోని పోలీస్ సిబ్బంది ఒకరోజు వేతనాన్ని వితరణగా అందజేశారు. పోలీస్ సిబ్బంది అందజేసిన ఒకరోజు వేతనం 5 లక్షల 38 వేల రూపాయల చెక్కును ఆత్మాంజనేయులు సతీమణి తిరుపతమ్మకు జిల్లా ఎస్పీ అందజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అధికారులు, ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి కిరణ్ పాల్గొన్నారు.

వెన్నా నాగేంద్రమ్మకు రక్షణ కల్పించాలి : అరవిందబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: రొంపిచర్ల మాజీ ఎంపీపీ, రొంపిచర్ల మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు వెన్నా బలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ రక్షణ కల్పించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు హంతకుడు పమ్మి వెంకటేశ్వర రెడ్డి, అతని సోదరునిపై పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ పోలీసులు హంతకులను కాపాడ్డానికి అడ్డదారులు తొక్కుతున్నారని హత్య కేసులో ఛార్జ్ షీట్ నమోదు చేయకపోవడం హత్యలో పాత్రధారులను, సూత్రధారులను తప్పించడానికేనని ఆరోపించారు. హంతకుడు వెంకటేశ్వర రెడ్డి, అతని సోదరుడు బాలకోటిరెడ్డి హత్య కేసులో రాజీకి రావాలని వెన్నా నాగేంద్రమ్మ ఇంటికి అర్ధరాత్రి వెళ్లి ఆమెను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇంత జరుగుతున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం వలన సామాన్యులకు చట్టం పై నమ్మకం పోతుందన్నారు. వెన్నా బాలకోట రెడ్డికి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినా రక్షణ కల్పించకుండా ఆయన హత్యకు పోలీసులు పరోక్షంగా కారణమయ్యారన్నారు. వెన్నా నాగేంద్రమ్మ కూడా ప్రాణహాని ఉందని ఆమెకైనా రక్షణ కల్పించి హంతకులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిందితుల పై చర్యలు తీసుకోకుండా పోలీసులను ప్రేరేపిస్తున్నరని విమర్శించారు. న్యాయవాది గుండాల సురేష్ మాట్లాడుతూ వెన్నా బాలకోటిరెడ్డిని హత్య చేసిన పమ్మి వెంకటేశ్వర రెడ్డి, ఇతర హంతకులను అరెస్టు చేసిన 19 రోజులకు కూడా ఛార్జ్ షీట్ దాఖలు చేయకుండా హంతకులకు రాచ మర్యాదలు చేస్తున్నారని మండిపడ్డారు. వెన్నా నాగేంద్రమ్మకు భద్రత కల్పించి బెదిరింపుదారుల పై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమ్మేత కోటి రెడ్డి, దాసరి ఉదయ్ శ్రీ,పులిమి రామిరెడ్డి, చల్ల సుబ్బారావు, వెన్నా శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మంచినీటి సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-మాచర్ల: మాచర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో మౌలిక వసతులు కరువయ్యాయి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామంటూ ప్రకటన చేసే అధికారులు ఆచరణలో ఆ దిశలో కనబడటం లేదు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు మాచర్ల బస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వేసవిలో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే, ప్రయాణికులకు కనీసం మంచినీటిని కుళాయిలను కూడా ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దాహం తీర్చుకునేందుకు నిర్దేశిత ధరలకంటే అదనపు ధరలు చెల్లించి మంచినీటి బాటిళ్లను బస్టాండ్‌లో కొనుగోలు చేయాల్సి వస్తుందని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. విషయం పై పలుమార్లు డిపో మేనేజర్‌కు విన్నవించుకున్నా స్పందించడం లేదంటూ పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కనీసం ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులైనా స్పందించి ఆర్టీసీ బస్టాండ్‌లో మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గిరిజన గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-కారంపూడి: గిరిజన సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, వై శివరామకృష్ణలు గురువారం తెలిపారు. బాలుర పాఠశాలలో 5వ తరగతిలో 40 సీట్లు, 6వ తరగతిలో 20 సీట్లు, 7వ తరగతిలో 24 సీట్లు, 8వ తరగతిలో 20 సీట్లు, 9వ తరగతిలో 8 సీట్లు ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. 5వ తరగతిలో ఓసి కేటగిరిలో 1 సీటు, ఎస్సీలకు 5 సీట్లు, బీసీలకు 2 సీట్లు, ఎస్టీలకు 32 సీట్లు 6 నుండి 9వ తరగతి వరకు అన్ని సీట్లు ఎస్టీలకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 30 వతేదిలోపు పాఠశాల నందు అందించాలన్నారు. బాలికల పాఠశాల నందు 5వ తరగతిలో ఎస్టీలకు 32, ఎస్సీలకు 5 సీట్లు, బిసిలకు 2 సీట్లు, ఓసీలకు 1 సీటు, 6వ తరగతిలో ఎస్టీలకు 28 సీట్లు, 7వ తరగతిలో ఎస్టీలకు 4 సీట్లు, 8వ తరగతిలో ఎస్టీలకు 5 సీట్లు, 9వ తరగతిలో ఎస్టీలకు 9 సీట్లు ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 30 వతేది వరకు దరఖాస్తులను పాఠశాల నందు అందించాలని, లాటరీ పద్ధతిలో సీట్లను భర్తీ చేస్తామని హెచ్ఎం శివరామకృష్ణ తెలిపారు.

యాప్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-శావల్యాపురం: ఆశా వర్కర్ల సేవల్లో వేగం పెంచేలా ప్రభుత్వం యాప్‌లను నిర్వహిస్తుందని జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ అధికారి సురేష్ అన్నారు. మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు 44 అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఈ-ఆశాయాప్, కిల్కారి యాప్, మొబైల్ అకాడమి, గర్భిణీ స్త్రీల కొరకు ప్రత్యేక యాప్, లాక్టింగ్ మదర్ కేర్ తదితర మొబైల్ యాప్ల వాటి వినియోగంపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం, హెల్త్ సూపర్వైజర్లు సాయిగీత, ఉమాదేవి, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున కొండ సందర్శించిన మయన్మార్ బృందం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నాగార్జున కొండను మయన్మార్ మత వ్యవహారాలు, సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ బృందంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ న్యోమైంట్‌టున్, అసిస్టెంట్ డైరెక్టర్లు టున్‌టున్‌ఏయ్, ఫియోఫ్యాకెకో, మే మైట్‌నోకో ఉన్నారు. ముందుగా విజయపురిసౌత్ లోని హరిత రిసార్ట్ కు చేరుకున్న ఈ బృందానికి టూరిజం మేనేజర్ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. హరిత రిసార్ట్స్ లో ఆతిథ్యం స్వీకరించిన అనంతరం నాగసిరి లాంచీలో కొండకు చేరుకున్నారు. అక్కడ మ్యూజియం లోని బుద్ధుని చరిత్ర, పాలరాతి విగ్రహాలను, శిల్పాలను, ప్రధాన స్తూపాలతో పాటు పురాతన ఆనవాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నాగార్జున కొండ ప్రత్యేకత,చారిత్రక అంశాలను పురావస్తు పరిశోధకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మయన్మార్ బృందానికి వివరించారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ఏడి లాజ్వంత్ నాయుడు, బుద్ధవనం డిజైన్ ఇంచార్జ్ శ్యాం సుందరరావు, వినయతుల్లా, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: ఏపీ ట్రాన్స్ కో అధికారులు, ఆర్సీఎం పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వ్యక్తి విద్యుతాఘాతంతో మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొప్పునూరు గ్రామానికి చెందిన ఆలేటి దావీదు (50) గత 15 సంవత్సరాలుగా విజయపురిసౌత్‌లోని సాగరమాత పుణ్య క్షేత్రం వద్ద కూల్ డ్రింక్ షాపు నడుపుతున్నాడు. ఆర్సీఎం పాఠశాల ఆధ్వర్యంలో 8 షాపులను నిర్మించడంతో ఒక షాపును దావీదు అద్దెకు తీసుకున్నాడు. అయితే గదులకు అద్దె మాత్రం ఆర్సీఎం సిస్టర్స్ వసూలు చేస్తుండగా, విద్యుత్ బిల్లులు ట్రాన్స్ కో సిబ్బంది వసూలు చేస్తున్నారు. గత సంవత్సర కాలంగా ఆర్సీఎం కాంప్లెక్స్‌లో నిర్మించిన 8 గదుల గోడలకు, వస్తువులకు విద్యుత్ ప్రవాహం జరుగుతుంది. దీనిపై ట్రాన్స్ కో సిబ్బందికి, ఆర్సీఎం స్కూల్ యాజమాన్యంకు సమస్య పరిష్కరించాలని పలు మార్లు వ్యాపారస్తులు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. గురువారం ఆలేటి దావీదు ఓ కస్టమర్‌కు కూల్ డ్రింక్ ఇచ్చే క్రమంలో ఫ్రిజ్ డోర్ తీశాడు. ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య, స్థానిక వ్యాపారులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా అప్పటికే దావీదు మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్ఐ పి.అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

సీహెచ్ఓ జ్యోతి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-బెల్లంకొండ : సీహెచ్ఓ జ్యోతి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని పీహెచ్‌సీ వైద్యాధికారి కోటేశ్వరరావు, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్‌లు అన్నారు. గురువారం సీహెచ్ఓ/మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగంలో చేరుతున్న సందర్భంగా ఆమెకు చంద్రాజూపాలెం ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వీడ్కోలు నిర్వహించి జ్ఞాపికతో పుష్ప గుచ్ఛముతో సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కేవీ కోటేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణే ఘనతకు మార్గమని ఉద్యోగులు ప్రజలకు సేవలు అందిస్తే ప్రజలు చిరస్మరణీయంగా గుర్తు ఉంచుకుంటారని ప్రజలకు సేవలు అందించి ప్రజల మనల్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ సీహెచ్ఓ జ్యోతి హయాంలో వన్నాయపాలెం వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు పల్నాడు జిల్లాలో ప్రథమంగా ఎన్నిక అవటంలో ఆమె పాత్ర గర్వించదగ్గది అన్నారు. విధి నిర్వహణ పట్ల జ్యోతికి ఉన్న అంకిత భావం వెలకట్టలేనిదని భవిష్యత్తులో ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించి ఉద్యోగంలో సేవా దృక్పథం పెంపొందించుకోవాలని శాంసన్ అభిలాషించారు. పబ్లిక్ హెల్త్ నర్స్ రాణి హెల్త్ సూపర్‌వైజర్ ఫ్లోరెన్స్ స్టాఫ్ నర్స్ కోటేశ్వరి, ఫార్మసిస్ట్ శ్రీవల్లి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఎఫ్ఎన్ఓ సల్మా పాల్గొన్నారు.

ఉదయం 6 నుంచి 10 వరకు పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి కూలీ లను ఉద్దేశించి ఫీల్డ్ అసిస్టెంట్ గుంటూరు బాబురావు మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం ఆరు గంటలకే పనిలో చేరి తమకు కేటాయించిన కొలతల ప్రకారం పనులు చేయాలని బాబురావు తెలిపారు. పనికి వచ్చే ప్రతి ఉపాధి కూలీ అవసరమైన సామాగ్రితో పాటు మంచినీళ్లు తెచ్చుకోవాలని తెలిపారు. పనికి తగ్గ వేతనం లభిస్తుందని వివరించారు.

ఇళ్ల పట్టాల పంపిణీ అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర-అద్దంకి : అమరావ తిలో పేదలకు ఇళ్ళ పట్టాల పంపి ణీని చంద్రబాబు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. పేదల ఇళ్ళ పట్టాలపై చంద్రబాబు అహంకారపూరిత, దిగజారుడు వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులు కృష్ణచైతన్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక శాఖా గ్రంథాలయం గ్రంథపాల కులు చుండూరి సుగుణరావు ఆధ్వ ర్యంలో వేసవి విజ్ఞాన శిభిరంలో భాగంగా గురువారం సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ స్పోకెన్ ఇంగీష్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వేసవి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - మార్టూరు : వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రంథాలయ పాలకులు పీజే రామారావు అన్నారు. శాఖా గ్రంథాలయం మార్టూరు నందు గురువారము వేసవి విజ్ఞాన శిబిర (తరగతులు) కార్యక్రమాలు నిర్వహించినాము. ఈ కార్యక్రమం నందు 14 మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి కథలు చదివించటం, చెప్పించడం జరిగినది. విద్యార్థినీ, విద్యార్థులకు పాటలు, పద్యాలు, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహించారు.

బస్సు నుంచి జారిపడి వృద్ధురాలికి గాయాలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఓ వృద్ధురాలు ఆర్టీసీ బస్సు దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడిన సంఘ టన గురువారం ఏల్చూరు సినిమా హాలు సెంటర్ వద్ద జరిగింది. స్థానికుల సమాచారం ప్రకారం అద్దంకి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నుంచి గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన ఓ వృద్ధురాలు సినిమా హాలు సెంటర్ వద్ద దిగింది. బస్సు తగిలి కిందపడిన వృద్ధురాలి బస్సు వెనుక చక్రాలు కాళ్లపైకి వస్తున్న సమ యంలో స్థానికులు పెద్దగా కేకలు వేశారు. డ్రైవర్ అప్రమత్తమై బ్రేకులు వేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీనిపై సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రురాలిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించగా ఆమె తరఫున బంధువులు నిరాకరించటంతో సిబ్బంది వెనుదిరిగారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని యేట్ర వారి పాలెం గ్రామానికి చెందిన సజ్జ వెంకట సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో సహజ మరణం పొందారు. వైఎస్సార్ బీమాలో భాగంగా తక్షణ సహాయం క్రింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆయన భార్య సజ్జ సీత గారికి యేట్రా వారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చీరాల పద్మావతి, పంచాయితీ కార్యదర్శి డి పద్మావతి, సచివాలయ కన్వీనర్ చీరాల శ్రీనివాస రెడ్డి, వార్డు మెంబరు యేట్ర నాగిరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి గ్రామ వాలంటీర్ పి.టి రంగసాయి పాల్గొన్నారు.

భూసార పరీక్షల ప్రాముఖ్యత

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వేసవిలో ప్రతి రైతు తమ పొలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షలు నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి టి బాలాజీ గంగాధర్ అన్నారు .గురువారం ఆయన మాట్లాడుతూ తమ పొలంలో చెట్ల నీడలేని చోటును చూసుకొని వి ఆకారంలో అడుగు లోతు గుంతలు తీసి మట్టిని సేకరించి ఆరబెట్టాలన్నారు. అనంతరం ఆ మట్టిని నాలుగు భాగాలుగా విభజించి మెత్తని పొడిలా చేసుకోవాలన్నారు ఎదురెదురు భాగాలను కలిపి పరీక్షలను నిర్వహించుకోవాలన్నారు. దీని ద్వారా పంట పొలాలకు ఏ మోతాదులో ఎరువులు వాడాలో తెలుస్తుందన్నారు తద్వారా రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గి లాభాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. 10 రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి భూసార పరీక్ష నిర్వహించుకోవాలని ఆయన అన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - పర్చూరు : మండ లంలోని నూతలపాడు గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు పర్చూర్ ఎస్సై ఎస్సీ ప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుండి పదివేల రెండు వందల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని, వారిని కోర్టులో హాజరపరుస్తామని ఎస్సై తెలిపారు. గ్రామాలలో పేకాటాడుతున్న వారి సమాచారాన్ని తమకు తెలియజేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై చెంచు ప్రసాద్ తెలిపారు.

మెరుగైన సేవలు అందించండి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మంగా తీసుక ొచ్చిన సచివా లయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాలని తహశీల్దార్ సుబ్బారెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని వైదన గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలోని గృహ నిర్మాణాలపై ప్రత్యేకంగా సమీక్షించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - సంతమాగులూరు : శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పోలీసు సిబ్బందికి బాపట్ల సబ్ డివిజన్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం సాయంత్రం సంతమాగులూరు పోలీస్ స్టేషన్ ను సీఐ బి.ప్రభాకర్ తో కలిసి డీఎస్పీ సందర్శించారు. ముందుగా ఎస్సై ఎం.వి. శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సచివాలయ మహిళా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా డీఎస్పీ పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం స్టేషన్లో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను తనిఖీలు జరిపి, ఎస్సైకు పలు సూచనలు చేశారు. అలాగే సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. వివిధ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి స్టేషన్ కు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా, గౌరవంగా మసలుకోవాలని చెప్పారు. విధి నిర్వహణలో ఎవరూ కూడా అలసత్వం, దురుసుగా ప్రవర్తించరాదని హితవు పలికారు. శాఖాపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అదేవిధంగా నామ్ హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారని ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. మండలం పరిధిలో అసాంఘిక శక్తులైన మాదకద్రవ్యాలు, జూదం, గంజాయితో పాటు సైబర్ నేరగాళ్ల జాడ కనిపిస్తే ఉక్కుపాదంతో అణచివేయాలని పేర్కొన్నారు. సచివాలయ మహిళా పోలీసుల సహకారంతో గ్రామాలు పల్లెల్లో నేర నియంత్రణకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం సంతమాగులూరు సర్కిల్ ఆఫీసును సందర్శించడం జరిగింది. సీఐ ప్రభాకర్ తో మాట్లాడారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని డీఎస్పీ దిశానిర్దేశం చేశారు.

ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు న్యాయం చేయలి

విశాలాంధ్ర - బాపట్లటౌన్ : బాపట్ల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అట్రాసిటీ కేసులను పటిష్టపరిచి బాధితులకు న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు నూతన డిఎస్పి వెంకటేశ్వర్లను కోరారు. గురువారం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం నందు నూతన డిఎస్పిని దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు చార్వాక మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో శిక్షలు పడినప్పుడే దళితులపై దాడులు తగ్గుతాయన్నారు. మాల మహానాడు అధ్యక్షుడు రోజన్ బాబు మాట్లాడుతూ అట్రాసిటీ కేసులలో బాధితులు పక్షాన నాయకుల యొక్క సూచనలు కూడా పోలీసులు పరిగణలోకి తీసుకోవాలని డిఎస్పి వెంకటేశ్వర్లను కోరారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ బాపట్ల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసులు అన్ని విభాగాలలో ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నారని సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు, దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వల్పంగా తగ్గిన వడగాలులు

విశాలాంధ్ర - బాపట్లటౌన్ : గతనాలుగు రోజులుగా భానుడి ప్రతాపంతో ఉష్ణోగ్రత స్థాయి 46 డిగ్రీలు రావడంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. గురువారం సాయంత్రం నుండి చల్లటి గాలులు రావడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రతి ఏడాది జిల్లా పరిధిలో 37 నుండి 40 డిగ్రీలు అత్యధికమైన ఉష్ణోగ్రత స్థాయి నమోదవుతుండేవి. గత నాలుగు రోజుల నుండి అన్ని ప్రాంతాలలో ఏసీలు వాడకం పెరిగినందున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ట్రిప్ అవడం పరిపాటిగా మారింది. ఉష్ణోగ్రత ఇదే స్థాయిలో ఉంటే మరణాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని పలువురు వైద్యులు సూచిస్తున్నారు. గురువారం వాతావరణం కొంత చల్లబడడంతో ఉష్ణోగ్రత స్థాయి తగ్గుముఖం పడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

మెరుగైన వైద్య సేవలకు కృషి చేస్తా

విశాలాంధ్ర -చీరాల : రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని నూతన ఇన్చార్జి సూపర్డెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.సుభాషిణి అన్నారు. చీరాల సూపర్నెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శేషు కుమార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాపట్ల ఇన్చార్జి డిసిగా బదిలీ అవటంతో ఇన్చార్జి సూపర్డెంట్ గా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.తాను నెల్లూరు నుంచి నాలుగు సంవత్సరాల క్రితం చీరాల ఏరియా ఆసుపత్రికి బదిలీపై వచ్చారన్నారు. ఆసుపత్రి గురించి పూర్తిస్థాయిలో తనకు అవగాహన ఉందని, గతంలో కంటే ప్రస్తుతం వైద్య సేవలు మెరుగుపడ్డాయన్నారు. సూపర్నెంట్గా బాధ్యతలు స్వీకరించిన తాను ఇక్కడ ఉన్న కొన్ని రకాల సమస్యలను పరిష్కరించి రోగులకు 24 గంటలు ఉచిత వైద్యం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.సర్జరీలు, వైద్య సేవలు కోసం,సదరం ఇతర సర్టిఫికెట్ల కోసం కొంతమంది డబ్బులు వసూల చేస్తున్నారని ఆరోపణలు తన దృష్టికి వచ్చాయన్నారు. వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించి ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఆస్పత్రిలో రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు దాతల సాయం అవసరం ఉందని వారు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. రోగులకు వైద్య సేవలో ఎటువంటి అసౌకర్యం ఏమైనా ఫిర్యాదులు ఉంటే తనకు లిఖితపూర్వకంగా తెలియజేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సీపీఐలో చేరిన ఖాసింవలి

విశాలాంధ్ర-కనిగిరి : సిపిఎం పార్టీలో జరుగుతున్న నిరంకుశ ధోరణి నచ్చక పార్టీలో ఇమడలేక సిపిఐ పార్టీలో చేరుతున్నట్లు కనిగిరి మున్సిపాలిటీకి చెందిన ఖాసింవలి అన్నారు. ఖాసింవలి సిపిఎం పాతూరు పట్టణ కార్యదర్శిగా, సిఐటియులో నాయకులుగా, ఆంధ్ర ప్రజా నాట్యమండలి కనిగిరి ప్రాంత నాయకుడిగా ప్రధాన భూమిక పోషించిన ఆయన గురువారం కనిగిరి దర్శి భవన్లో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన జరిగిన సిపిఐ మండల సమితి సమావేశంలో ఖాసింవలి సిపిఐ పార్టీలో చేరారు.

యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర -చీరాల : కొంతకాలంగా తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పిన వ్యక్తి పెళ్లికి నిరాకరించడంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటన గురువారం ఉదయం వెలుగుచూసింది. మృతురాలి కుటుంబ సభ్యులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం కడవకుదురు గ్రామానికి చెందిన దేవరకొండ రవి కుమార్తె దేవరకొండ లక్ష్మీప్రసన్న ప్రస్తుతం చీరాల వైకుంఠపురం సచివాలయంలో శానిటేషన్ అండ్,ఎన్విరాన్మెంట్ సెక్రటరీగా ఉద్యోగం చేస్తుంది. అయితే చీరాలలో లక్ష్మీప్రసన్న చదువుకున్న సమయంలో సుమారు ఏడు సంవత్సరాల నుంచి జె.పంగులూరు మండలం తకెళ్లపాడు గ్రామానికి చెందిన కారుమంచి గోపితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది.దీంతో ఇద్దరూ పెళ్లి చేసుకుందామని అనుకున్నారు.అయితే ఎంతకీ గోపి పెళ్లిచేసుకోక పోవటంతో లక్ష్మీప్రసన్నకు కుటుంబ సభ్యులు పర్చూరుకు చెందిన వేరొక వ్యక్తితో రెండు సంవత్సరాల క్రితం వివాహం చేశారు.అనంతరం కొన్ని కారణాల వల్ల కొద్దిరోజులకే వీరు విడిపోయారు అప్పటి నుంచి లక్ష్మీప్రసన్న చీరాలలో ఉద్యోగం చేస్తూ ఇక్కడే ఉంటుంది. ఈ క్రమంలో గోపిని పెళ్లిచేసుకోవాలని కోరటంతో అతను ఎంతకీ సమాధానం చెప్పకపోవటంతో పాటు కొద్దిరోజులుగా చరవాణి కూడా స్విచ్ ఆఫ్చేశాడు. దీంతో లక్ష్మీప్రసన్న విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పటంతో వారు చీరాల ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. విచారణ కోసం బుధవారం రాత్రి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చిన గోపి,ఇతని కుటుంబ సభ్యులు... లక్ష్మీప్రసన్న గురించి అసభ్యకరంగా మాట్లాడి పెళ్లిచేసుకోనని చెప్పటంతో లక్ష్మీప్రసన్న (29) తీవ్ర మస్థాపానికి గురైందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.దీంతో చీరాలలో రైలు ఎక్కి జాండ్రపేట సమీపంలో కదిలే రైలు నుంచిదూకి ఆత్మహత్య చేసుకుందని వారు తెలిపారు. ఘటనపై చీరాల జీఆర్పీ పోలీసులు కేసు నమోదుచేశారు.లక్ష్మీప్రసన్న మృతికి కారణమైన గోపి ఇతని తండ్రి వెంకట్రావు, కోటేశ్వరరావు,కుమార్ మరికొందరిని వెంటనే అరెస్టుచేసి కుటుంబానికి న్యాయం చేయాలని మోహన్ కుమార్ ధర్మ,ఇతర నాయకులు డిమాండ్ చేశారు.

'వెలుగు'లో..వసూల్ రాణులు

- రుణాల మంజూరులో చేతివాటం
- ఏటా రూ.లక్షల్లో దండుకుంటున్న వైనం
- ఏపీఎంకు తెలియకుండానే ఈ వ్యవహారం జరుగుతోందా..?
- సీసీలు, వీవోఏలు కుమ్మక్కు
- ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పీసీపల్లి :
పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషించాల్సిన వెలుగు సిబ్బంది అవినీతితో అంటకాగు తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కార్య క్రమాలను ఆదాయ వనరుగా మార్చుకుని అందినకాడికి దండు కుంటున్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు ఇచ్చే లింకేజీ రుణాలలో కమీషన్లు వసూలు చేస్తూ ఏటా లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు సిసిలు వివోఏలు కుమ్మక్కై ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడం తీవ్ర ఆరోపణలకు తావిస్తోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాల్సిన డిఆర్డిఎ వెలుగు సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని ఆదాయమార్గంగా మార్చుకుంటున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల అమాయకత్వం అవసరాన్ని ఆసరాగా చేసుకుని వసూళ్ల పర్వం సాగిస్తున్నారు. రుణాలు పొందిన గ్రూపు సభ్యులతో స్వయం ఉపాధి సంబంధించిన యూనిట్లు గ్రౌండింగ్ చేయించి ఆర్థికాభివృద్ధికి చేయూతని వ్వాల్సిన వారు అదనపు ఆదాయమే మార్గంగా ముందుకు సాగుతున్నారు. దీంతో పొదుపు సంఘాల మహిళలు కూడా బ్యాంకుల నుండి తీసుకుంటున్న రుణాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుకారిపోతుంది.

బ్యాంకు లింకేజీ రుణాల్లో పర్సంటేజీ

జిల్లాలోని పొదుపు సంఘాలకు ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పిస్తుంది. దీంతో పొదుపు సంఘాల సమావేశం నిర్వహించుకొని తీర్మానం చేసుకున్నట్లుగా నిర్ధారిస్తూ వెలుగు సిబ్బంది సంతకం చేస్తేనే బ్యాంకులు రుణం మంజూరు చేస్తాయి. ఈ అవకాశాన్ని కొందరు ఆదాయమార్గంగా మార్చుకున్నారు లక్షకు రూ.2000 నుంచి రూ.3000 రూపాయల వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారు. ఇలా ఏటా లక్షలాది రూపాయలు డ్వాక్రా మహిళల నుండి వెలుగు సిబ్బంది బొక్కేస్తున్నారు. వెలుగు సిబ్బంది వసూళ్ల పర్వం గురించి ఆయా సంఘాల సభ్యులు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం లేదని తీవ్ర విమర్శలకు తావిస్తుంది. పిసిపల్లి మండలంలో నేటికీ అక్రమంగా సిసిల సహాయంతో వీవోఏలు అక్రమంగా డ్వాక్రా సంఘాల నుండి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. గతంలో మండలంలో గ్రూపుకి 1000 మనిషికి వంద రూపాయలు లెక్కన అక్రమంగా సిసిలు ఆదేశాలతో వివోఏలు వసూలు చేసిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఈ విషయం ఆ నోటా ఈనోటా పడి బయటకి రావడంతో పలు పత్రికల్లో కథనాలు రావడంతో వెంటనే తేరుకున్న వెలుగు సిబ్బంది కొందరికి మాత్రమే వారు తీసుకున్న డబ్బులు వెనక్కి ఇచ్చారు. ఇంత జరిగినా పై అధికారులు మాత్రం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో పైఅధికారులు ఎవరూ చర్యలు తీసుకోకపోవడంతో మాకు ఏమవుతుందిలే..? మాపై చర్యలు తీసుకునే అధికారులు ఎవరున్నారులే..? అనే ఉద్దేశంతో డ్వాక్రా మహిళల దగ్గరనుండి లక్షల్లో డబ్బులు వసూలు చేయడం ఈరోజుకి కొనసాగుతుంది.

పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి..!

పోలీసుల మొహరింపు, వాగ్వివాదం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు పెంచి సామాన్యుడికి ప్రభుత్వ వైద్య సేవలను చేరువచేసి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని ప్రభుత్వం వైద్యాధి కారులకు సూచిస్తుండగా కొందరు వైద్యాధికారులు తీరుతో ప్రభుత్వానికి మచ్చ తీసుకొచ్చే సంఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీకి ప్రసవం చేసేందుకు ఇక్కడి వైద్యులు సిబ్బంది ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి చేతులెత్తేయ డంతో మరో ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ముందు వైద్యం చేసిన వైద్యాధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన అక్కడి వైద్యులు జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు తరలిం చాలని సూచించగా అక్కడికి వెళుతున్న క్రమంలో దళిత కాలనీకి చెందిన నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు మేరకు తిమ్మసముద్రం దళిత కాలనీకి చెందిన తేళ్ల చిన్న బాబు, సంధ్య (27) భార్యా భర్తలు. వీరికి ఇద్దరు మగ పిల్లలు. ప్రస్తుతం సంధ్య 9వ నెల గర్భిణీగా ఉండగా ఈనెల 17న ఉదయం గ్రామంలోని ఆశా వర్కర్ మరియమ్మతో కలిసి గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలకు సాధారణ పరీక్షల కొరకు రాగా అక్కడ విధుల్లో ఉన్న ప్రభుత్వ వైద్యురాలు, వైద్య సిబ్బంది సంధ్యను పరీక్షించి పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయని మరికొద్ది సేపట్లో తాము వైద్యశాలలో సుఖ ప్రసవం చేస్తామని చెప్పి సంధ్యను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ఉంచి ఆశా వర్కర్ మరియమ్మను అక్కడినుండి పంపించేశారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు స్థానిక ప్రభుత్వ వైద్యురాలు ఎం ప్రసన్న సూచనల మేరకు స్టాఫ్ నర్స్ స్వరూప రాణి అక్కడి వైద్య సిబ్బంది గర్భిణి సంధ్యకు ప్రసవం చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో సాయంత్రం పొలం పనులకు వెళ్లిన సంధ్య కుటుంబ సభ్యులు బంధువులు విషయం తెలుసుకొని ప్రాథమిక వైద్యశాల వద్దకు చేరుకొని ఏం జరుగుతుందని ప్రశ్నించగా ఇక్కడ

మీరు ఏం మాట్లాడొద్దు బయటికి వెళ్ళండి అంటూ బంధువులను కుటుంబ సభ్యులను వైద్య సిబ్బంది బయటకు వైద్యశాల నుండి పంపించేశారు. కొద్దిసేపు అయిన అనంతరం సంధ్యకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆందోళనకు గురై చేయి దాటి పోయిందని గ్రహించిన వైద్యాధికారి ప్రసన్న, స్టాఫ్ నర్స్ స్వరూప రాణి ఇతర వైద్య సిబ్బంది సంధ్యను చీరాలలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాల్సిందిగా బంధువులకు సూచించడంతో హుటాహుటిన చీరాల తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని ఒంగోలు తరలించాలని సూచించారు. అంబులెన్స్‌లో సంధ్యను ఒంగోలు తరలిస్తున్న క్రమంలో తీవ్ర రక్తస్రావంతో మార్గమధ్యలో మృతి చెందింది. సంధ్య భర్త చినబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న స్థానిక ఎస్సై ఉయ్యాల హరిబాబు మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగిం చారు. ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతోనే సంధ్య మృతి చెందిందని మృతదేహంతో తిమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం వైద్యాధికారుల నిర్లక్ష్యంతోనే సంధ్య మృతి చెందిందని తమకు న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విధులకు కూడా గైర్హాజరయ్యారు. దీంతో ఒంగోలు వన్ టౌన్ టూ టౌన్ రూరల్ సిఐలు వెంకటేశ్వర్లు, జగదీష్, రాంబాబు తోపాటు ఎస్ఐలు ఉయ్యాల హరిబాబు ఆంజనేయులు, అంకమ్మరావు కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని శాంతింప చేసే ప్రయత్నం చేశారు. కొద్దిసేపు పోలీసులకు బాధితులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ మృతదేహంతో బయటా యించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

మున్సిపల్ వైస్ చైర్మన్ రేసులో నాగరాజు

సీఎం జగన్‌తో మాట్లాడుతున్న కౌన్సిలర్ నాగరాజు(ఫైల్)

విశాలాంధ్ర-అద్దంకి : మున్సిపాలిటి వైస్ చైర్మన్-2 పదవిని దక్కించుకునేం దుకు 16వ వార్డు కౌన్సిలర్, కాపు నాయకుడు వైసీపీ సీనియర్ నాయ కులు సందిరెడ్డి రమేష్ ముఖ్య అనుచ రుడు యేజెండ్ల నాగరాజు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా ఉన్న 1వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన అనంతలక్ష్మీ పదవీ కాలం నవంబర్‌తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో ఆ పదవిని దక్కించుకునేందుకు నాగరాజు ప్రయత్నాలను ప్రారంభించారు. మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మత్యకార భరోసా కార్యక్రమానికి నిజాంపట్నం వచ్చిన సందర్భంగా నాగరాజు సీఎంను కలసి అద్దంకిలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను వివరించి తాను వైస్‌చైర్మన్ పదవిని ఆశిస్తున్నానని ఆ పదవి తనకు ఇచ్చినట్లు అయితే కాపు ఓటర్లపై ప్రభావం ఉంటుందని వివరించారు. వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యతో మాట్లాడి న్యాయం చేస్తామని సీఎం చెప్పినట్లు నాగరాజు తెలిపారు. గడచిన ఎన్నికల్లో 16వ వార్డులో అందరూ వైసీపీ ఓడిపోతుంది అనుకున్న తరుణంలో అనూహ్యంగా నాగరాజు తన ప్రత్యర్థిపై 280 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి పట్టణంలో సంచలనం సృష్టించారు. నాగరాజు వార్డు అభివృద్ధి కోసం, వైసీపీ బలోపేతం చేసేందుకు కృష్ణచైతన్య సహకారంతో కృషి చేస్తున్నారు. ఆయన ఆశీస్సులతో పదవి వస్తుందని కౌన్సిలర్ నాగరాజు ధీమా వ్యక్తం చేశారు.

బియ్యం దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - వేటపాలెం : 'వేటపాలెంలో పెట్రేగుతున్న రైస్ మాఫియా" అంటూ గురు వారం విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురించిన కథనానికి ఎన్ఫోర్స్మెంట్ డి.టి.స్వర్ణలత స్పందిం చి తనిఖీలు చేశారు. బియ్యంలో పిడిఎఫ్ రైస్ కల్తీలు జరుగుతున్నాయని అభియోగాలు ఉన్నాయని అలాంటి కల్తీలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, షాపులలో ఎలాంటి ధరల పట్టిక లేకపోవటంపై దుకాణ దారులను ఆమె ప్రశ్నించారు. వెంటనే ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, అన్ని రకాల బియ్యపు శాంపిల్స్‌ను ఆమె సేకరించారు. శాంపిల్స్‌ను లేబరేటరీకి పంపుతామని శాంపిల్స్‌లో ఎలాంటి అవకతవకలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు పోలీస్ స్టేషన్లో ఎస్పీ వార్షిక తనిఖీ

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్పి వకుల్ జిందాల్ వార్షిక తనిఖీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు మహిళా పోలీసుల పనితీరు విధులపై ఆరా తీయనున్నారు. ఎస్పీ తనిఖీ నేపథ్యంలో వేటపాలెం పోలీస్ స్టేషన్లలోని అన్ని రికార్డులను, ఇతర సమాచారాలను స్థానిక పోలీసు అధికారులు సిద్ధంగా ఉంచారు.

మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రికి తాండ్ర వినతి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : జిల్లాలో మాజీ సైనికులు, వార్ విడోస్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సంఘీక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జునను మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. మంత్రి మేరుగను తాండ్ర కొల్లూరులోని క్యాంప్ కార్యాలయంలో గురువారం కలిసి పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మాజీ సైనికుల సమస్యలు వెంటనే సంబంధిత అధికారు లకు తెలిపి త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి ఆదేశించారని తాండ్ర తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు షేక్ కరిముల్లా, రాయపూడి శ్రీనివాసరావు, బాషా, కాలహస్తీశ్వరరావు, విడో నాగమణి మాజీ సైనికులు పాల్గొన్నారు.